UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
Ph No: **27677242** Fax No: **27650366** **email: aputf2000@yahoo.com**

**ప్రచురణార్థం** తేది: 17.01.2012

# ప్రమోషన్ సమస్యల పరిష్కారానికి విద్యామంత్రి హామీ
# బికామ్ వారికి ప్రమోషన్ అవకాశం
# వికలాంగులకు 3% రిజర్వేషన్ అమలు
# - యుటియఫ్

ఉపాధ్యాయుల ప్రమోషన్ షెడ్యూల్ అమలులో ఎదురయ్యే తక్షణ సమస్యలు పరిష్కారానికి మాధ్యమిక విద్యాశాఖమంత్రి శ్రీ కె. పార్థసారధి హామీ ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్. నారాయణ, ఐ. వెంకటేశ్వరరావులు తెలియజేశారు. ఈ రోజు (17.01.2012) మంగళవారం మధ్యాహ్నం విద్యాశాఖమంత్రితో చర్చించిన విషయాలపై వెంటనే ఆదేశాలు ఇస్తామని తెలియజేసారన్నారు.

1. జిఓ 4లోని బోధనార్హతలను ప్రమోషన్ పొందే ఉపాధ్యాయులకు వర్తింప చేయుటకు అంగీకరించారు.
2. జిఓ 42 ప్రకారం వికలాంగులకు 3 శాతం ప్రమోషన్స్‌లలో రిజర్వేషన్లు వర్తించే విధంగా ఈ రోజే (17.01.2012) డిఎస్‌సి నుండి ఆదేశాలు డిఇఓలకు పంపుతామని చెప్పారు.
3. ప్రమోషన్‌ద్వారా భర్తీ చేసే స్థానాలను బదిలీల కౌన్సిలింగ్‌కు ఖాళీలుగా చూపించుటకు అంగీకరించారు. అయితే న్యాయపరమైన అంశాలు పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.
4. ఈ ప్రమోషన్ షెడ్యూల్‌లో ప్రమోషన్ పొందినవారికి జాయినింగ్ తేదీ 23.01.2012 కామన్‌గా ఉండే విధంగా ఆదేశాలు ఇస్తామన్నారు.
5. గత జూన్‌లో జరిగిన కౌన్సిలింగ్‌లో ఫిజిక్స్ పోస్టులలో గణిత బోధన చేస్తున్న ఉపాధ్యాయులను, గణితం స్కూల్ అసిస్టెంట్ పోస్టులలో పని చేస్తున్న ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్‌ను ముందుగానే సర్దుబాటు చేయుటకు అంగీకరించారు. షెడ్యూల్ ప్రకారం ప్రమోషన్ కౌన్సిలింగ్ పూర్తి చేయాలని యుటియఫ్ నేతలు విజ్ఞప్తి చేశారు.

| | |
|---|---|
| **(ఎన్. నారాయణ)** | **(ఐ. వెంకటేశ్వరరావు)** |
| అధ్యక్షులు | ప్రధానకార్యదర్శి |